# నేను రాముణ్ణి కాను!

-రావినూతల సువర్ణాకన్నన్

"నమస్కారం బాబూ!"

విశాలమైన భవంతి మెయిన్ హాల్లో కూర్చుని కూతురు సింధుతో కబుర్లు చెబుతున్న శాంతారామ్ తలతిప్పి గుమ్మంకేసి చూశాడు. గుమ్మంలో డ్రైవర్ రాముడు, పక్కన అతని మరదలు సీత చేతులు జోడిస్తూ నిల్చున్నారు.



"ఏమిట్రా విశేషం? ఈ అమ్మాయెవరు?" వాళ్ళని ఆప్యాయంగా ఆహ్వానిస్తూ అన్నాడు శాంతారామ్.

"నా మరదలు సీత బాబూ!" సిగ్గుగా అన్నాడు రాముడు.

"ఏది? పిలక జడ వేసుకుని పొట్టి పొట్టి గౌన్లు తొడుక్కుని చెట్టు కింద తొక్కుడు బిళ్ళ లాడే సీతేనా ఇది?" విస్మయంగా అడిగాడు శాంతారామ్.

అందాల సీత మరింత సిగ్గులమొగ్గయింది.

"ఎల్లుండి పొద్దున అమ్మోరి గుళ్ళో- నా పెళ్ళి బాబూ! నాకు అదీ, దానికి నేనూ తప్ప ఎవరూ లేరు కదా? చిన్నప్పుడంతా మంచిది కాదని మా పక్కింటి కాంతమ్మత్తే హటాత్తుగా లగ్గాలెట్టించే సింది. మాకు మీరు తప్ప ఎవరున్నారు? అందుకే మా పెళ్ళికి మీరే దగ్గరుండి జరిపించాలి. అది చెప్పాలనే వచ్చాం" సిగ్గు, కంగారు కలిసిన గొంతుతో అన్నాడు రాముడు.

"కంగ్రాచ్యులేషన్స్ రాముడూ!" అంటూ వచ్చాడు శాంతారామ్ మేనల్లుడు నగేష్. శాంతారామ్, సింధు కూడా అభినందించారు.

అయితే శాంతారామ్‌కి ఢిల్లీ వెళ్ళాల్సిన పనుందనీ, పెళ్ళికి రాలేకపోయినా సాయంత్రమైనా వచ్చి అక్షింతలు వేసి వెడతాననీ ప్రామిస్ చేశాడు. అంతే కాదు, రాముడి పెళ్ళిక్కావాల్సినవన్నీ కొని వాళ్ళ పెళ్ళి దగ్గరుండి జరిపించాల్సిందని కూతురుకీ, కాబోయే అల్లుడికీ మరీ మరీ చెప్పాడు.

యజమాని రానందుకు ముందు బాధపడినా, ఆ సాయంత్రానికైనా వచ్చి దీవిస్తానని ప్రామిస్ చేసేసరికి కాస్త తృప్తిపడ్డాడు రాముడు. తర్వాత ఆయన ఆశీస్సులు తీసుకుని వెళ్ళిపోయారా కాబోయే దంపతులు.

తల్లినీ, తండ్రినీ ఒకేసారి పోగొట్టుకున్న రాముణ్ణి శాంతారామ్, అతని భార్య ఆదుకున్నారు. ఇంట్లోనే వుంచుకున్నారు. వాడికప్పుడు ఎనిమిదేళ్ళు. అన్నింటా చురుగ్గా వుంటూ, చేతనైన పన్లు చేస్తూ అందరికీ ఆప్తుడైపోయాడు. నాలుగేళ్ళ సింధుని ఎంతో అపురూపంగా చూసుకునేవాడు. ఆమెతోపాటు పెరుగుతూ ఆమె పుస్తకాలన్నీ చదివేవాడు.

వాడికి పదిహేనేళ్ళప్పుడు మేనత్త కూతురు సీత అనాథగా అతని దగ్గరకొచ్చింది. వాడే ఆమెకి సర్వస్వం. వాడిమాటే ఆమెకి వేదం. వాడికి ఆమె అంటే ప్రాణం. ఇద్దరూ మల్లీశ్వరి సినిమాలో నాగరాజూ, మల్లిలా వుండేవారు.

కాలక్రమేణా ఎన్నో పన్లు నేర్చుకుని ప్రస్తుతం శాంతారామ్ కారు డ్రైవరుగా వున్నాడు రాముడు. అయితే పేరుకి డ్రైవరే గాని 'ఆల్ ఇన్ వన్' అంటారంతా. అతనికా ఇంట్లో అంత చనువుంది. స్వతంత్రం వుంది. ముఖ్యంగా శాంతారామ్ భార్య కాలం చేయడంతో సింధుని ఓదార్చే సమయంలో వారిమధ్య మరింత చనువు పెరిగింది.

అతనికి యజమాని అంటేనే కాదు సింధు అన్నా, సింధుక్కాబోయే భర్త నగేష్ అన్నా కూడా చాలా గౌరవాభిమానాలున్నాయి.

శాంతారామ్ కూడా అతన్ని ఎంతో ఆదరంగా చూస్తాడు. అతనికోసం కాస్త దూరంగా వున్న ఓ చిన్న స్థలంలో ఓ రెండు గదుల ఇల్లు కూడా కట్టించి ఇచ్చాడు. ఆ ఇంట్లోనే సీతారాముల కాపురం.

సీతకి సిగ్గు చాలా ఎక్కువ. ఇంటిపన్లు చేసుకోవడం తప్ప ఎక్కువగా బయటికి వెళ్ళేది కాదు. శాంతారామ్ కూడా బిజినెస్‌లు, రాజకీయాల హడావిడిలో వున్నవాడు కావడంతో చాలా రోజులుగా ఆమెని చూడలేదు. చూశాక ఆశ్చర్యపోయాడు. వాళ్ళ పెళ్ళికి మనస్ఫూర్తిగా సహాయసహకారాలు అందే ఏర్పాట్లు చేశాడు.

అనుకున్నట్టే సీతారాముల పెళ్ళి అమ్మవారి ఆలయంలో నిర్విఘ్నంగా జరిగిపోయింది నగేష్ సింధుల ఆధ్వర్యంలో. సీతారాముల దృష్టిలో యజమాని ఓ దేవుడు. సింధు ఓ దేవత.

మధ్యాహ్నం వున్నంతలో గదిని చక్కగా అలంకరించి, సీతని శోభనపు పెళ్ళికూతురిలా తీర్చిదిద్ది- "ఇంక మేం వస్తాం తల్లీ...! నీ అనుభవాల్ని రేపు నాకు చెప్పాలి" అంటూ సీత చెవిలో గుసగుసలాడి వెళ్ళిపోయింది సింధు నగేష్‌తో కలిసి.

ఒకరిద్దరు ముత్తయిదువలు తప్ప అంతా వెళ్ళిపోయారు. ఆరవుతుండగా శాంతారామ్ ఢిల్లీ నుంచి వచ్చాడని ఎవరో వచ్చి చెప్పడంతో ఆయన్ని తీసుకురావడానికి ఉత్సాహంగా పరుగెత్తాడు రాముడు పెళ్ళికొడుకు అప్పుడే గడప దాటకూడదన్న అమ్మ



లక్కల మాటలు వినకుండానే. అతనటు వెళ్ళిన రెండునిమిషాలకల్లా శాంతారామ్ వచ్చాడు ఓ ఖరీదైన ప్రజెంటేషన్‌తో. అతడిని చూడగానే అంతా నిల్చుని నమస్కరించారు. సీత భక్తిగా కాళ్ళకి నమస్కరించింది. ఆమెని ఆప్యాయంగా లేవదీసి ఆశీర్వదించి తను తెచ్చిన గిఫ్ట్‌ను ఆమెకందించాడు శాంతారామ్. 'లక్ష్మిలా వున్నావమ్మా! ' అంటూ. అయిదు పదినిమిషాలు గడిచాయి. కానీ రాముడు రాలేదు. "వీడికన్నీ తొందరే! నేనొస్తాను కదా! పసువు కాళ్ళతో వీడు బైటికివెళ్ళడం దేనికి?" విసుక్కున్నాడు శాంతారామ్.

"వచ్చేస్తారు. మీరు కూర్చోండి" వినయంగా అంది సీత. అతను కూర్చున్నాడు. మరో పది నిమిషాలు గడిచాయి కానీ రాముడు రాలేదు.

"ఇంక మేం వస్తాం సీతా! రాముడితో చెప్పు!" అంత పెద్దాయన ఎదురుగా వుండడం కాస్త ఇబ్బందిగా అనిపించిన అమ్మలక్కలు మెల్లగా తప్పుకున్నారు.

"శోభనం చీరా? చక్కగా వుంది" నవ్వుతూ అన్నాడు శాంతారామ్. అతని కళ్ళలో చిత్రమైన మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. అయితే అదేం గమనించని సీత–

"అమ్మాయిగారే కొన్నారు బాబూ!" అంది ఆనందంగా.

"ఈ పూల జడా అదీ..!"

"అదీ అమ్మాయి గారే వేశారు. ఉండండి. కాఫీ తెస్తాను" అంటూ లోపలికి పరుగెత్తింది సీత.

రెండో గదినే శోభనం గదిలా అలంకరించింది సింధు చాపమీద పరువు తెల్లటి బెడ్‌షీట్ అదీ వేసి. ఓ పక్కగా వంట సామగ్రి, ఓ కిరసనాయిలూ, స్టౌ వున్నాయి.

ఆమె కాఫీ తెచ్చేసరికి వీధి తలుపు మూసి గడియ వేసేసి వుంది. అతని కళ్ళు మత్తుగా చూస్తు న్నాయామెకేసి. ఆమె మనసు ఏదో కీడును శంకించింది. భయం భయంగా కాఫీ అందించబోయిన సీత చేతిలోని కాఫీకి బదులు ఆమె చేతినే అందుకున్నాడతను. ఆమె హడలిపోయింది. సున్నితంగా చేతిని విదిలించుకుని గదిలోకి పరుగెత్తింది. అతను ఆమెననుసరించాడు. అతన్నించి ఖరీదైన పెర్ఫ్యూమ్ వాసన రాకపోతే అప్పటివరకు అతను మూడు పెగ్గుల బ్రాందీ సేవించాడని ఆమె గ్రహించేదే. జేబులోంచి ఓ చిన్న బాటిల్ తీసి ఓపెన్ చేసి తాగుతూ–

"సీతా నిజంగా రంభలావున్నావ్ సుమా! ఇంత అందాన్ని సొంతం చేసుకుంటున్న రాముణ్ణి చూస్తే నాకు ఈర్ష్యగా వుంది" ఆమె నడుం చుట్టూ చేయి వేసి దగ్గరికి లాక్కుంటూ అన్నాడతను.

"తప్పు బాబూ! మీ బిడ్డలాంటి దాన్ని. మీరలా మాట్లాడకూడదు. ఉండండి బావ వస్తున్నాడేమో చూస్తాను" అంటూ విడిపించుకోబోయిన ఆమెని వదలకుండానే పెద్దగా నవ్వేశాడతను.

"అలాగే అనుకుందునే. కానీ నీ అందం నన్ను పిచ్చివాణ్ణి చేసేసింది. నిన్ను పొందలేని జన్మ వృథా! రా! నా కోరిక తీర్చు! బలంగా ఆమెని గుండెలకదుముకుంటూ అన్నాడతను.

"బాబుగారూ!"

'అవునే! నాకోరిక కాదనకు. రాముడిప్పుడు రాడు. వాణ్ణి కావాలనే నేను బయటికి పంపాను ఓ పథకం వేసి. పిచ్చివాడు. వాడు నాకోసం చూస్తుంటాడు. ఈలోగా మనం అమర సుఖాలు అనుభవించవచ్చు. ఇది మన మధ్యనే వుంటుంది!" అంటూ ఏదేదో మాట్లాడుతున్నాడతను. మాట తడబడుతోంది. ఒళ్ళు స్వాధీనం తప్పుతోంది. బతిమాలి విసిగిపోయిన సీత ఎదురుతిరిగింది. అయినా ఆమె శక్తి చాల్లేదు. అరిచింది. అది అరణ్యరోదనే అయింది. క్షణాల్లో ఆమె బట్టలు స్థానభ్రంశమయ్యాయి. పోరాడి, పోరాడి అలసిపోయింది సీత. జీవితాంతం ఆనందంగా, ఓ మధుర స్మృతిగా గుండెల్లో పదిలంగా దాచుకోవలసిన శోభనం రాత్రి సీతపాలిట కాళరాత్రి అయ్యి ఆమె జీవితాన్నే కాటు వేసింది. అతనిలోని మగాడు శాంతించాడు. ఆమె నిస్సహాయంగా ఏడుస్తూ వుండిపోయింది. అప్పుడే తలుపు తట్టారు ఎవరో. గభాల్న లేచి తలుపు తీసి వచ్చిన రాముడిమీద పడి బావురుమంది సీత. అస్తవ్యస్తంగా చుట్టుకున్న ఆమె బట్టలూ అవీ చూసి జరిగిందేవిటో అర్థమైన రాముడు ప్రతిమే అయిపోయాడు కొన్ని క్షణాలు.

అతనలా వుండగానే–



## తెలివైన మణిరత్నం

తన కెరీర్ మొదట్లో యావరేజ్ సినిమాల్నీ, తరువాత సూపర్ హిట్లూ ఇచ్చి, మళ్ళీ ఈమధ్య ఫ్లావుల్లోకి దిగిన మణిరత్నం చాలామంది దర్శ కులకంటే తెలివైన బుర్ర వున్న దర్శకుడు. సినిమాలు తీయడంలో తెలివితేటల్ని పక్కన పెడితే, 'దిల్ సే' సినిమా అమ్మిన తర్వాత చెన్నైలోని ఓ పోష్ ఏరియాలో రెండుకోట్ల బడ్జెట్‌తో ఓ బంగళా బేరమాడుతున్నాడట!

"సారీరా రావుడూ! తాగిన మైకంలో ఏదో పొర పాటు చేశాను. జరిగిందంతా మర్చిపోండి. ఇదిగో ఇవి తీసుకుని సీతకేమైనా చేయించు" అంటూ మూడు వంద నోట్ల కట్టలు అక్కడున్న స్టూలు మీద పడేసి తలుపులు తీసుకుని వెళ్ళిపోయాడు శాంతారామ్.

** ** ** ** ** **

మూడు రోజులు గడిచిపోయాయి. రాముదు పన్లకి వస్తూనే వున్నాడు. గంభీరంగా వున్న అతన్ని చూసి "ఏవిటి రాముడూ...! కొత్తగా పెళ్ళయినవాడివి జామ్ జామ్ మంటూ వుండాలి గానీ ఆముదం తాగినట్టు ఆ మొహమేమిటీ?" అంది సింధు నవ్వుతూ.

'అప్పుడే ప్రణయ కలహాలేవైనా వచ్చాయేమో?" అల్లరిగా అన్నాడు వగేష్.

"ఛ! సీత పిచ్చిది. ఒట్టి అమాయకురాలు. అలాంటిది ఈ రావుడి మీద అలగడమా? ఏం రాముడూ! సీతేం చేస్తోంది?" అనడిగింది సింధు.

"అది...భూమిలో కలసిపోయిందమ్మా" గొణిగాడు రాముడు. అర్థం కానట్టు చూశారు సింధు, నగేష్.

"అదే!మా పెళ్ళయితే ఏదో దేవతకి మొక్కు తీరుస్తానని అనుకుందిట!.. అందుకే.. దేవుడి దగ్గరికెళ్ళింది!" రాముడి గొంతులో దుఃఖం సుళ్ళు తిరిగింది.

'మొక్కుకుంటే ఇద్దరూ కలసి వెళ్ళాలి గానీ. తనొక్కతే.... ఆమె మాట పూర్తి కానేలేదు.-

"ఇదిగో రాముడూ! ఇంకో గంటలో ఫ్లయిట్ వుంది. నేనూ, నగేష్ బెంగుళూరు వెళ్ళాలి. కారు సిద్ధం చేయి" అంటూ హడావిడిగా మేడమీదికి వెళ్ళిపోయాడు అప్పుడే వచ్చిన శాంతారామ్.

రాముడు కదిలాడు భారంగా.

** ** ** ** **

ఫ్లయిట్‌కి ఏదో ట్రబులొచ్చి గమ్యం చేరేసరికి దాదాపు అర్థరాత్రయింది . శాంతారామ్‌కి చాలా అలసటగా వుంది. తమ కోసం కారు వస్తుం దని చూసిన అతనికి కారు కనిపించకపోవడంతో చిరాకు పెరిగిపోయింది. ఎలాగో మేనల్లుడితో కలిసి ఇల్లు చేరాడు.

"మామయ్యా! నాకు చాలా అలసటగా వుంది. నేను పడుకుంటాను" అంటూ తన గదిలోకి వెళ్ళి ముసుగు బిగదీశాడు నగేష్.

తన గదిలోకెళ్ళి బట్టలు మార్చుకుంటున్న శాంతా రామ్ కళ్ళు చిత్రంగా ముడుచుకున్నాయి. టేబిల్ మీద మూడు నోట్ల కట్టలు. కొన్ని విడి నోట్లు! ఒక్క అంగలో అక్కడికెళ్ళి వాటినందుకున్నాడు. ముప్ఫయ్ వేల రూపాయిలు. అవి తను రాము డికిచ్చినవి. అవి కాక మరో పది వంద నోట్లు. పేపర్ వెయిట్ కింద ఓ చిన్న స్లిప్. అతని గుండె దడదడలాడింది. ఒణుకుతున్న చేతులతో స్లిప్ అందుకున్నాడు. అతని కళ్ళు తిరిగిపోయాయి. అందులో ఇలా వుంది-

బాబు గారూ! మీరు చేసిన వనిని భరించలేక నా భార్య ఆత్మహత్య చేసుకుంది. అది తట్టుకోలేని నేను మొదటిసారిగా తాగాను. ఆ మైకంలో అమ్మాయి గారిని చూశాను. అంతే నిలువలేక పోయాను. ఎలాగో మత్తుమందిచ్చి ఆమెని మా ఇంటికి తీసుకెళ్ళి. మీరు చేసిన పనే నేనూ చేశాను. కానీ బాబూ! మీరు తప్పు ఎలాంటి పరిస్థితిలో చేశారో అర్థమయింది. మీమీదున్న కసి పోయింది. కానీ నా భార్య శీలానికి విలువ మీరిచ్చారు. మరి మీ అమ్మాయి శీలాని క్కూడా ఇవ్వాలిగా. అందులోనూ పెద్దింటి పిల్ల. అందుకే మీరిచ్చిందానికి మరో వేయి కలిపి ఇక్కడ పెడుతున్నాను. ప్రస్తుతం అమ్మాయి గారు మా ఇంట్లోనే వున్నారు. గుట్టుచప్పుడు కాకుండా తీసికెళ్ళిపోండి. ఎంతైనా పెద్దింటి వ్యవహారం కదా?... ఉంటాను. -మీ రాముడు.

శాంతారామ్‌కి కాళ్ళకింద భూమి కదిలింది. చెవుల్లో హోరు మొదలయింది. గుండె వేగం హెచ్చింది. అలాగే ఒక్క అంగలో కూతురి గదిలోకి వెళ్ళి చూశాడు. అది ఖాళీగా వెక్కిరించింది. అతను ఒణి కిపోతున్నాడు. పిడికిళ్ళు బిగుసుకున్నాయి. కళ్ళు చింతనిప్పల్లా అయిపోసాగాయి. టేబుల్ సొరుగు లోని రివాల్వర్ తీసుకుని కిందికి పరుగెత్తాడు. క్షణాల్లో అతని కారు రాముడి ఇంటి ముందు ఆగింది. ఆవేశం అతడిని నిలువనీయడంలేదు. తలుపులు బాదాలనుకుని మళ్ళీ ఆ ప్రయత్నాన్ని మానుకుని మెల్లిగా తట్టాడు.

రెండు నిమిషాల తర్వాత తలుపులు తెరుచుకు న్నాయి. సింధు వాడే పెర్ఫ్యూమ్ వాసన గుప్పున వచ్చింది. చెదిరిన జుత్తుతో, అస్తవ్యస్థంగా వున్న లుంగీతో ఎర్రని కళ్ళతో తలుపులు తీశాడు రాముడు.

అసలే నిప్పులు చెరుగుతున్న శాంతారామ్ రాముడి వాలకాన్ని , ఖరీదైన పెర్ఫ్యూమ్ వాసనని భరించలే కపోయాడు. ఒకేసారి అతని మీదికి దూకుతూ-

"అంత కొవ్వెక్కిందిరా! నా తిండి తిని ఒళ్ళు పెంచి నా ఇంటికే ఎసరు పెడతావా?" అంటూ ఎడాపెడా బాదేశాడు. రావుడి పెదవి చిట్లి రక్తం చిమ్మింది. అయినా శాంతారామ్ ఆవేశం చల్లార లేదు. జేబులోని రివాల్వర్ తీసి అతని గుండెలకి గురి పెట్టాడు. అంతే! ఒక్క అంగలో వచ్చి చేయి పట్టుకున్నాడు రాముడు. ఉడుం పట్టులా వున్న అతని పట్టు నుంచి బయటపడాలని యత్నించిన శాంతారామ్ చేయి నిస్సహాయంగా వుండిపోయింది.

"ఏమిటి? పెద్ద పేద్ద మాటలు మాటాడుతు న్నావ్? నన్ను చంపడానికొచ్చావా? ఇదిగో ఆ ఉద్దేశమే నాకూ వుంటే నువ్వానాడే మట్టిలో కలసిపోయేవాడివి. పిచ్చివేషాలేశావో గంగలో కలప డానికి ఒక్క బొమిక కూడా మిగలదు. జాగ్రత్త!.. అయినా ఎందుకంత గింజుకుంటావ్? నువ్వు నా భార్య మానప్రాణాలకి కలసి ముప్ఫయ్ వేలి చ్చావ్. నేన్నీకు నీ కూతురి మానానికి మాత్రమే ముప్ఫయిన్నొక్కవేల రూపాయిలిచ్చాను. వాటితో తృప్తిపడు. వెళ్ళు. ఆ గదిలో నీ కూతురుంది. తీసుకుపో!" అంటూ బలవంతంగా శాంతారామ్ చేతిలోని రివాల్వర్ అందుకున్నాడు రాముడు.

బిగుసుకుపోయాడు శాంతారామ్. అతను రాము డిలో అంత ఆగ్రహం ఎనాడూ చూడలేదు. అప్రయత్నంగా అతని కాళ్ళు పక్కగదిలోకి నడి చాయి. ఏ పక్క మీదనయితే తను సీతను అమానుషంగా అనుభవించాడో, అదే పక్కమీద పడుకుని నిద్రపోతుంది సింధు. పక్కనంతా నలి

గిన పూలు. ఆమె ఒంటి నిండా ఆభరణాలను అలంకరించి వుంది. నుదుట బొట్టు, జుత్తు చెరిగి వున్నాయి. పగిలిన గాజుల ముక్కలు వెక్కిరిస్తున్నాయి. కూతురి పరిస్థితి కళ్ళారా చూసిన శాంతారామ్ దూర్వాసుడే అయ్యాడు. ప్రాణభయం పోయింది. అతనిమీదపడి రివాల్వర్ లాక్కుని అతనికి గురిపెట్టి "చావరా!" అంటూ అరిచాడు.

"ఆగు?" గర్జించిందో గొంతు. ఉలిక్కిపడి చూశాడతడు.

సింధు!.. మెరుపులా వచ్చి రాముడికి అడ్డంగా నిల్చొని "ఎందుకతన్ని కాలుస్తున్నావ్?" అంది నిగ్గదీస్తున్నట్టు.

"సింధూ! వాడు .. ఆ దుర్మార్గుడు.. నిన్ను.. దుఃఖంతో మాట రావడం లేదు శాంతారామ్‌కి.

"రేప్ చేశాడు అంతేగా?"

"సింధూ!"

"అవును.. వయసు ముదిరిన వాడివి. నువ్వే కూతురి వయసులో వున్న సీతని.. అందులో నవ వధువుని అంత దారుణంగా రేప్ చేసి ఆమె ప్రాణాన్ని పొట్టన పెట్టుకున్నావ్. అలాంటిది వయసులో వున్నవాడు.. అందునా తాగిన మైకంలో రేప్ చేయడంలో తప్పేంవుంది? అయినా నన్ను నుభవించినందుకు పరిహారం చెల్లించేశాడుగా?" కసిగా అంది సింధు.

బిత్తరపోయాడు శాంతారామ్. అతని చేతిలోని రివాల్వర్ జారి కిందికి పడిపోయింది.

"ఇంక వెళ్ళు!.. నేను రాముడి దగ్గరే వుంటాను!" మరో బాంబు పేల్చింది సింధు.

మరింత ఒణికిపోయాడు శాంతారామ్.

"అమ్మా! నావల్ల పొరపాటే జరిగిపోయింది. పోయిన సీత ఎలాగూ రాదు. రాముడికి కాస్త డబ్బిచ్చి పంపేద్దాం!.. నువ్వింటికొచ్చేయ్. జరిగిందంతా మర్చిపో. నీకోసం నాగు ఎదురుచూస్తుంటాడు!" వేడికోలుగా అన్నాడు.

"ఏవిటి? బావ నాకోసం ఎదురు చూస్తుంటాడా? అలనాటి రాముడి నుంచి ఈనాటి బాలుడి దాకా స్త్రీని మర బొమ్మలానే చూస్తున్నారు నాన్నా! ఆనాటి రాముడు శీల పరీక్షకోసం భార్యని అగ్ని ప్రవేశం చేయమంటే ఈనాటి పురుషపుంగవులు ఆమెకు ఆ శ్రమ కూడా దేనికని వాళ్ళే కిరోసిన్, పెట్రోల్ పోసి తగలపెట్టేస్తున్నారు. అన్నీ తెలిసిన బావ ఇంకా నన్ను చేసుకుంటాడనే అనుకుంటున్నావా?" పిచ్చిదానిలా నవ్వింది సింధు.

"ఒద్దమ్మా! ఇదేం అతనికి తెలీకుండా నేను చూసుకుంటాను. అసలు ఇది జరగలేదనే అనుకో!" అనునయంగా అన్నాడు శాంతారామ్.

"ఏవిటి? నువ్వు చూసుకునేది?" గర్జించినట్టు అంది నగేష్ గొంతు.

"నువ్వా?" గుండె ఆగినట్టయింది శాంతారామ్‌కి ఓ క్షణం.

"అవును నేనే. నీకు కాబోయి తప్పిపోయిన అల్లుణ్ణి. చూడు మామా! నాకు అంతా తెలిసి పోయింది. నీవెనుకే వచ్చాను" వికటంగా నవ్వాడు నగేష్.

శాంతారామ్‌కి చెమటలు పట్టాయి. అయినా తేరుకుని..

"అదికాదురా నాగూ! అసలు సింధుకేం తెలీదు. ఆ రాముడే...

అతని మాట పూర్తి కానేలేదు–

"ఏవిటి? రాముడు చేశాడు. సింధుకేం సంబంధం లేదంటావ్? లేకపోతే మరో పదిలక్షలు ఇచ్చి నా నోరు ముయ్యాలని చూస్తావ్. అంతేనా? ఇదిగో మామా! చెడిపోయిన నీ కూతుర్ని చేసుకోవడానికి నేనూ సిద్ధంగా లేను. నువ్వూ వద్దు. నీ కూతురూ వద్దు" రెండు చేతులూ చచప్పడయ్యేలా జోడించాడు నగేష్.

జరిగిందీ, జరగబోయేదీ గ్రహించిన శాంతారామ్‌కి వూపిరి అందలేదు. నిల్చున్నపాటునే కుప్పకూలిపోయాడు.

"ఇంక ఆయన్ని వదిలేయి బావా!" సున్నితంగా అంది ఓ గొంతు.

"బలవంతంగా తలతిప్పి చూశాడు శాంతారామ్. సీత....! ఆమె చేతిలో ఓ ట్రంక్‌పెట్టె!

"సీత!' అప్రయత్నంగా ఆమె పేరుని ఉచ్ఛరించాయి శాంతారామ్ పెదవులు.

"అవును సీతే! నీ చేత అమానుషంగా చెరపబడ్డ లేడికూనలాంటి సీత. ఆత్మహత్య చేసుకోబోతుంటే మేమే రక్షించాం. గంభీరంగా అంది సింధు.

"మేమే.. అంటే..?"

"నేనూ, సింధూ?.. ఖంగుమంది నగేష్ గొంతు.

""మరి రాముడు.." అయోమయంగా చూశాడు శాంతారామ్.

"రాముడు రాముడే. నీలాంటి రావణుడు కాదు. అతను అమాయకుడూ, అతి మంచివాడూ కాబట్టి ఇంత చేసినా నిన్ను ప్రాణాలతో వుంచాడు" కసిగా అంది సింధు.

"నువ్వు తాగుబోతువని తెలుసు. తిరుగుబోతువనీ తెలుసు, కానీ కన్నకూతురు లాంటి అమ్మాయిని ఛీ!"మొహం తిప్పుకున్నాడు నగేష్.

"పద బావా! హెచ్చరించింది సీత.

"వస్తాం అమ్మాయి గారూ! మాకోసం దారుణమైన నాటకం ఆడారు. అందుకు నగేష్ బాబుగారు కూడా సహకరించారు. ముఖ్యంగా నా సీతని కాపాడి అప్పగించారు. మీ ఋణం ఎన్ని జన్మలెత్తినా తీర్చుకోలేనిది!" మసకబారిన కళ్ళతో రెండు చేతులూ జోడించాడు రాముడు.

"ఎక్కడికెళ్తావ్ రాముడూ! జాలిగా అంది సింధు.

"తెలీదమ్మా! ఇక్కడికి దూరంగా.. నాసీతకి ఈ పీడకల గుర్తు రానంత దూరం వెళ్ళి కొత్త జీవితం ప్రారంభిస్తాం.

శాంతారామ్ తల కుంగిపోయింది. మొహం పాలిపోయింది. నోరు పడిపోయినట్టయింద.

"రావుడూ! క్షణం వుండు" అంటూ తన ఒంటి నున్న నగలన్నీ ఒల్చి ఓ చిన్న బాక్సులో పెట్టి అతనికందిస్తూ–

"ఇవి మా అమ్మ నగలు. ఎప్పుడో మా తాతగారు నాకోసం చేయుంచిన నగలు. ఇవన్నీ తీసుకుని ఏదైనా మంచి వ్యాపారం చేసుకుని హాయిగా బతకండి' అంది సింధు.

అయితే వాటినతను తీసుకోలేదు. "ఒద్దమ్మా! మీ దయుంటే చాలు. ఈ డబ్బూ, నగలూ నాకు ఆనందాన్నిస్తాయనుకోను" అన్నాడు స్థిరంగా.

సింధు మొహం గంభీరంగా అయిపోయింది.


"సీతా చూశావా! రాముడు నన్ను మానాన్న గ్రూపులో కలిపేశాడు. కానీ సీతా! మీరిలా పొట్ట చేతబట్టుకుని వెళ్తే నేనూ, బావా పెళ్ళి చేసుకున్నా హాయిగా కాపురం చేసుకోగలమా? పోనీ ఓవని

## ఊపు మీదున్న అజయ్‌జడేజా

వికాస్‌దేశాయ్ దర్శకత్వం వహిస్తున్న సినిమాలో నటిస్తున్న మాధురీదీక్షిత్ తన ప్రక్కన హీరోగా నటించడానికి ఏరికోరి అజయ్‌జడేజాని సెలెక్ట్ చేసుకుంది. ఆ కేరెక్టర్‌కోసం చాలామంది చాలా రకాలుగా ప్రయత్నించగా మాధురి మాత్రం జడేజాయే కావాలందట. క్రికెట్‌లోనే కాకుండా బయట కూడా బాగానే ఊపుతున్నాడన్నమాట.



చేయండి. ఈ నగలు తాకట్టు పెట్టి ఏ ఆటో అయినా కొనుక్కుని మనుగడ సాగించండి. ఏమో! ఆ ఆటోనే పెద్ద ఇండస్ట్రీగా మారి మరి కొందరికి జీవనోపాధి అందిస్తుందేమో! నామాట ఎవ్వరూ పొల్లుపోదు. మీ చేతికి డబ్బు రాగానే తిరిగి నా నగలు నాకిచ్చేద్దురుగాని" సీత చేతులు పట్టుకుని, నిష్టూరంగానూ, వేడికోలుగానూ అంది సింధు.
సీత భర్తకేసి చూసింది.
"తీసుకో రాముడూ!" అన్నాడు నగేష్.
అప్రయత్నంగా దాన్నందుకున్నాడు రాముడు.
"రాముడూ ఒక్కమాట! మెల్లిగా అంది సింధు.
"చెప్పండమ్మా!" అన్నాడతను వినయంగా.
"జరిగిందంతా మర్చిపోతారుగా.. ఈ విషయం సీత దగ్గర ఏనాడూ ఎత్తకు..."
"అవును రాముడూ! స్త్రీ మనసు చాలా సున్నిత మైనది. చిరుగాలికే రెపరెపమంటుంది. అందుకే సీత శీలం కోల్పోయిందని..."
"లేదు బాబూ! నా సీత శీలం కోల్పోలేదు. నా సీత నిప్పులాంటిది. ఎవరో కామాంధుడు ఒళ్ళు మరిచి తాకినంత మాత్రాన నిప్పు నిప్పు కాకుండా పోతుందా? ఎందరో పాపులు తనలో మునిగినంత మాత్రాన గంగ అపవిత్రురాలవుతుందా? నా సీతా అంతే బాబూ!" సీతని మరింత పొదివి పట్టుకుంటూ అన్నాడు రాముడు.
'రాముడూ!"
కాదు బాబూ! రాముడు కాదు ఇకనుంచి నాపేరు మార్చుకుంటాను. ఎవరో ఏదో అంటారని కట్టుకున్న భార్యని నిప్పుల్లో దూకమనేంత ధర్మ గుణం, ఎవడో తాగి వాగాడని ఇల్లాల్ని, నిండు చూలాల్ని అడవిపాలు చేసేంతటి దైవత్వం నాకు లేవు బాబూ! అందుకే నేను రాముణ్ణిగాను. నా సీతని మాత్రం నా గుండెల్లో పదిలంగా దాచు కుంటాను జీవితాంతం" అంటూ కంట్లో వూరిన నీటిని కండువాతో అద్దుకుంటూ ఓ చేత్తో ట్రంక్ పెట్టెని, మరో చేత్తో భార్యనీ పొదివి పట్టుకుని బైటికి నడిచాడు ఆ పిచ్చి నౌకరు సింధు, నగేష్‌లు పాలిపోయిన మొహాలతో చేతులు ఊపుతుంటే– 'సెహభాష్!" అన్నట్టు తూర్పు నించి సూర్యభగవా నుడు అల్లరిగా తొంగి చూశాడా దంపతులకేసి.



# బల్లకింద చేయి

"డాడీ నాకో హండ్రెడ్ రూపీస్ ఇవ్వండి"
'ఎందుకమ్మా?'
"పొండి డాడీ! అన్నింటికీ వివరాలు చెప్పాలి. పెద్ద చదువన్న తర్వాత అనేక అవసరాలుంటాయి..." బుంగమూతి పెట్టింది రమణి.
"సారీ అమ్మా మాటవరసకి అడిగాను. వంద కాకపోతే రెండు వందలు తీసుకో" అంటూ జేబులో నుంచి రెండొందలు తీసి కూతురి చేతిలో పెట్టాడు.




రమణి అనందంగా పక్కనే వున్న బుక్స్ తీసుకొని "నేను ఫ్రెండింటికి చదువుకోవడానికి వెళ్తున్నాను. వచ్చేటప్పటికి బాగా పొద్దుపోతుంది. మీరేమీ కంగా రుపడకండి" అని చెప్పి వెళ్లిపోయింది గబగబా.

"ఏమిటండీ! ఎంత గారాబం అయితే మాత్రం అది అడిగిన వెంటనే ఎంతంటే అంత ఇచ్చెయ్యడమేనా!" రుసరసులాడుతూ అంది భార్య లక్ష్మి లోపల్నుంచి వస్తూ.
"మనకి వున్నది ఒకే ఒక్క కూతురు. లేక లేక పుట్టింది. సంపాదించేది తనకోసమేగా. అన్నట్లు నాకు బజారులో పనుంది. స్నానం చేసి వస్తాను. త్వరగా అన్నం వడ్డించు" అని బాత్రూమ్‌లోకెళ్లాడు హడావుడిగా.
అతడి పేరు ముకుందరావు. ఆర్.ఐ.గా ఉద్యోగం చేస్తూ బల్లకింద చేయి పెట్టి బాగానే గడించాడు.

స్నానం చేసి వచ్చి భార్య వడ్డించిన వేడి వేడి అన్నం తిని నీట్‌గా తయారై సన్నగా విజిల్ వేసు కుంటూ వీధిలోకి వచ్చాడు. ఆరోజున బల్లకింద ఆదాయం పెద్దమొత్తంలో రావడంతో మనిషి బాగా హుషారుగా వున్నాడు.
వీధిలో రిక్షా ఎక్కి నేరుగా రంభ థియేటర్ దగ్గరికి వెళ్లాడు. సెక్స్ పిక్చర్. అప్పుడే మొద లుపెట్టారు. ముకుందరావు గబగబా టిక్కెట్టు తీసుకొని హాల్లోకి అడుగుపెట్టాడు. లోపల అంతా చీకటిగా వుండటంతో కష్టపడి సీటువెతుక్కొని కూర్చున్నాడు. తెరపై నగ్న దృశ్యాలను ఆత్రు తగా చూడసాగాడు. ఇంటర్వెల్ అవడంతో లైట్లు వేశారు. సరిగ్గా అప్పుడు చూశాడు ముకుంద రావు– అతడికి ముందులైనులో బోయ్‌ఫ్రెండ్‌తో వున్న తన కూతుర్ని. కరెంట్ షాక్ కొట్టినట్లయింది అతడికి.

"మా డాడీ సంపాదించిన పాపపు సొమ్ము ఇలా మన సరదాలకీ, సరసాలకీ పనికొస్తోంది" అంది ప్రియుడితో.
ముకుందరావుకి ఎవరో చెంపమీద కొట్టినట్లని పించింది.
ఆ రోజునుంచే బల్లకింద చెయ్యిపెట్టడం మాను కొన్నాడు.

–బి.రామకృష్ణ,
–అమరావతి.